# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు పత్రిక

సంపుటి :02    సంచిక :52    సోమవారం    17-11-2025    పేజీలు:4    వెల:2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి



క్రైమ్ కౌంటర్ న్యూస్ మిర్యాలగూడ టౌన్ వీరబాబు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభలో డబ్బికార్ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ద క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాత్ మర్చంట్ లో పనిచేసే కార్మికుల చేత యాజమాన్యాలు వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పది నుంచి 12 గంటలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. రోజంతా కష్టపడిన కనీస వేతనం అందక వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపింగ్ మాల్స్ లో విధులు నిలబడి ఉండాల్సి ఉంటుందన్నారు. దాని వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. పెరిగిన ధరలతో వేతనాలు సరిపోక సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వచ్చే వేతనం సరిపోక అప్పుల పాలవుతున్నారన్నారు.కనీసం కార్మికులు సంఘం పెట్టుకునే అవకాశం కల్పించకుండా ఒత్తడికి గురి చేస్తున్నారని చెప్పారు. క్లాత్ మర్చంట్ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలుచేయాలన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. వర్కర్లు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. కార్మికల పక్షాన సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డబ్బికార్ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా దైద దేవయ్య, ఉపాధ్యక్షులుగా రాపోలు శ్రీనివాస్,జె. గురువయ్య, సహాయ కార్యదర్శిగా రఘుకుమార్, వెంకటస్వామి, కోశాధికారిగా సుబ్బారావు లను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వవెంకటేశ్వర్లుజిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతంరెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పరు శురాములు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, ఆ యూనియన్ నాయకులు దేవయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి



ఏమ్మెల్సీ శంకర్ నాయక్

క్రైమ్ కౌంటర్ న్యూస్ మిర్యాలగూడ టౌన్ వీరబాబు. :- వెనకబడిన తరగుతులకు 42% రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నదని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యపరిచి రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం బీసీ నాయకులపై ఉందని శాసన మండలి సభ్యులు, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కోరారు.రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ నాయకులు తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా ఏమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, మండలిలో తీర్మానం చేసిందని కేంద్రప్రభుత్వానికి బిల్లు కాపీ పంపడం జరిగిందని చెప్పారు. బిల్లు అమలు పరచకుండా గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ లో పెట్టించింది కేంద్ర ప్రభుత్వమని తెలిపారు.ప్రతి బీసీ బిడ్డ బిల్లు అమలు కోసం ఉద్యమం చేపట్టి బీజేపీ నాయకులపై ఒత్తిడి తేవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.బిల్లు ఆమోదం పొందే వరకు బీసీ నాయకులు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ రెండు నాలుకలా దొరణితో బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలని కోరారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు పరిచే విషయంలో ఏర్పడని ఆటంకం బీసీ రిజర్వేషన్లు అమలుపరిచే విషయంలో ఆటంక పరచడం తగదన్నారు. బీసీ సంఘం నాయకులు తమ్ముడబోయిన అర్జున్ మాట్లాడుతూ రిజర్వేషన్ అమల పరిచే వరకు ఉద్యమం ఆగదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంచే విషయంలో తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాలువాతో సన్మానించిన ఉప్పల వెంకటేష్..



ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో నందు ఆర్మీ అకాడమీ శిక్షణ పొందిన ఎస్ఐలకు శాలువాతో సన్మానించిన.తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్... క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: - ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఎస్సైగా ఉద్యోగాలు సాధించిన సతీష్ రెడ్డి హేమలత ఎస్సైలు ఆదివారం హైదరాబాదులో ఉప్పలచాలబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నివాసంలో కృతజ్ఞతలు భావంతో కలవడానికి వచ్చిన సందర్భంగా వాళ్లకి శాలువాతో సన్మానించి ఎస్సై సతీష్ రెడ్డి ఎస్ఐ ఏమనతులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందు అకాడమీ చైర్మన్ నందు గారు మాజీ జెడ్పిటిసి నరసింహ బుచ్చిబాబు నరేందర్ వంశీ తదితరులు పాల్గొన్నారు

## మానవ వికాసం లో మహిళల శ్రమ అనేది పెద్ద విప్లవం.




డి. స్వరూప ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) రాష్ట్ర అధ్యక్షులు

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 16 ( గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో) :- మానవ వికాసంలో మహిళల శ్రమ అనేది పెద్ద విప్లవం అని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ డి. స్వరూప అన్నారు. ఈ రోజు ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) సూర్యాపేట జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు కోదాడ పట్టణంలోని ఎం.ఎస్ కళాశాలలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మొదటి క్లాస్ మానవ పరిణామ క్రమంలో మహిళల శ్రమ పాత్ర అంశాన్ని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు డి. స్వరూప బోధిస్తూ, గణ సమాజం నుండి నేటి గగన విహారం వరకు ప్రతి దానిలో స్త్రీలు అద్భుతమైన ప్రతిభాపాఠవాలు చూపినారని ఆమె కొనియాడారు. నీటి వాడకం నుండి నిప్పు వినియోగం వరకు, విత్తనాలు నాటడం నుండి మిగులు ఆహార ఉత్పత్తి వరకు మహిళలలు గొప్ప శాస్త్ర వేత్తలు అన్నారు. క్రమ క్రమంగా ఆదిమ సమాజం నుండి ఫ్యూడల్, పెట్టుబడిదారి సమాజానికి మారుతున్న క్రమంలో స్త్రీని రెండవ శ్రేణి పౌరులుగా పరిగణించడం జరిగింది అన్నారు. ఇక్కడ నుండే స్త్రీల పై హింస, లైంగిక దోపిడీ పెరిగింది అన్నారు. ఈ పెట్టుబడి దారి సమాజాన్ని, పరిరక్షించే పనిలో భాగంగానే నేడు కేంద్రంలోని బిజెపి హిందూ మతోన్మాద ఫాసిస్ట్ ప్రభుత్వం మహిళలను, మహిళా ఉద్యమాలను అణచి వేస్తుంది అన్నారు. అన్ని మతాలు, స్త్రీలను విలాస వస్తువు గానే చూస్తున్నాయని ఆమె ఆరోపించారు.ఇలాంటి పరిస్థితి ఎదుర్కొనే క్రమంలో భాగంగానే మహిళలు రాజకీయంగా ఎదగాలి అని ఆమె పిలుపునిచ్చారు. రెండవ క్లాస్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కామ్రేడ్ చంద్ర అరుణ మహిళలు మూఢనమ్మకాలు అనే అంశంను బోధిస్తూ, విజ్ఞానం వినిలాకాశంలో విహారం చేస్తుంటే, పాలకుల బుర్రలు బురదగుంటల్లో తేలి ఆడుతున్నాయని ఆమె ఎద్దేవ చేశారు. మానవ పునరుత్పత్తి ప్రక్రియ అనేది ప్రకృతి పరంగా సహజసిద్ధంగా జరుగుతుందని, దానికి పాలకవర్గాలు మతాన్ని అంటగట్టి బాబాలు,స్వాముల మహిమల పేరుతో మహిళలను మూఢవిశ్వాసాలలోకి నెట్టుతున్నారని ఆరోపించారు. సంతానం,అప్పుల విషయంలో పూర్వజన్మ కర్మఫలమని చెబుతూ బాబాలను, స్వాములను ఆశ్రయించే విధంగా ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. బాబాల, స్వాముల దగ్గర నిరంతరం లైంగిక వేధింపులు జరుగుతున్న, తొక్కిసలటలు జరిగి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న పాలకవర్గాలు వారిని ఇంకా ప్రోత్సహించడం సిగ్గుచేటు అన్నారు. మూడవ క్లాస్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ పేర్ల నాగయ్య మహిళా హక్కుల రక్షణ చట్టాలు - ఆచరణలో ఎదురవుతున్న ఇబ్బందులు అనే అంశంపై బోధిస్తూ, మహిళల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ, ఆచరణలో పాలకవర్గాలు అవలంబిస్తున్న దివాలా కోరు విధానాల వలన అవి నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. గృహహింస చట్టం, ఆస్తిలో హక్కు చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, గర్భస్థ పిండ నిర్ధారణ చట్టం ఆచరణలో ఘోరంగా విఫలమైనాయని ఆయన ఆరోపించారు. దేశ జనాభాలో 10 కోట్ల మంది మహిళలు తక్కువగా ఉన్నారని, స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా ఉండాల్సిన పరిస్థితులో మహిళా జనాభా ఇంత తక్కువగా ఉండడం సమాజ అభివృద్ధికి గొడ్డలి పెట్టులాంటిదని అన్నారు. స్త్రీ పురుష సమాన నిష్పత్తి కోసం మహిళా సంఘాలు పోరాటం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఈ శిక్షణా తరగతులకు ముగింపు ఉపన్యాసంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ,మహిళలు చైతన్యవంతమై, ఆర్థిక రాజకీయ సాంఘిక రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే మానవ వికాసం అభివృద్ధి చెందుతుందని, అందుకు ఈ రాజకీయ శిక్షణా తరగతులు ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషి మాత, కోశాధికారి జయమ్మ, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ, ఐతరాజు పద్మ, పేర్ల మల్లమ్మ, రేణుక, రేష్మ, మరియమ్మ, జానీ బేగం, మీనాక్షి, మణెమ్మ, భాగ్యమ్మ, భీమనపల్లి పద్మ, నర్సమ్మ, అనసూయ, ఎల్లమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజు కులస్తులంతా ఐక్యతతో హక్కులను సాధించుకోవాలి



ముదిరాజు సంఘ రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 16 ( గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ పరిధిలోగల రామిరెడ్డి పాలెం వద్ద మామిడి తోటలో ఆదివారం ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో కార్తిక మాస వనభోజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషా బోయిన భాస్కరరావు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజు కులస్తులంతా ఐక్యతతో హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో ముదిరాజుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ముసి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మన బోయిన వీరబాబు, చారు గుండ్ల సత్తయ్య, ముసి మట్టయ్య, అల్లి వీరబాబు, కైలాస వెంకటేశ్వర్లు, చిలక రమేష్, గుండ్లపల్లి వెంకయ్య, టి. రామయ్య, కే. నాగార్జున్, కాకి సీతారాములు, నాయన మల్లయ్య, ముదిరాజ్ మహిళా సోదరీమణులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పవిత్ర కార్తీక మాసంలో వనసమారాధన ఆధ్యాత్మిక భావజాలాన్ని పెంపొందిస్తుంది.



వనభోజనాలు సంప్రదాయం స్నేహభావాన్ని పెంచుతుంది.
సంఘ ఐకమత్యానికి వనభోజనాలు దోహధపడుతుంది.
ఇంత గొప్ప కార్యక్రమానికి భాగస్వామిని చేసిన పద్మాశాలీ సంఘం పెద్దలకు ధన్యవాదములు.
పద్మశాలీలు నా కుటుంబ సభ్యులే.. ఎల్లవేళలా నాకు అండగా నిలుస్తున్నారు.
సంఘ ఐక్యతకు, పద్మశాలీల అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ...
పద్మశాలీ కార్తీక వనసమారాధనకు ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్..

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 16 ( గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో) :- కోదాడ పట్టణ పరిధిలోలి నిర్వహించిన పద్మశాలీ కార్తీక వనసమారాధనకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, పవిత్ర కార్తీక మాసంలో వనభోజనాల ఏర్పాటు వల్ల ఆధ్యాత్మిక భావనతో పాటుగా స్నేహ భావం పెంపొందుతుందని తద్వారా సంఘం భాలోపేతమై సంఘ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ వనభోజనాల వల్ల సంస్కృతి అలవడి మానసిక పరిపక్వత వస్తుందని అందరూ స్నేహ భావం కలిగి ఉండాలని అభిలాషించారు. ఈ సందర్బంగా పద్మశాళీ సంఘ భలోపేతానికి, అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని మీరంతా నా కటుంబ సభ్యులని అన్ని వేళలా మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్బంగా మల్లయ్య యాదవ్ గారికి పద్మశాలీ పెద్దలు, యువత, మహిళలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాళీ సంఘ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ చైతన్యాని కి కమ్మ కులస్తులు బాసటగా నిలవాలి.



కార్తీక మాస వనభోజనాలు ఐక్యతకు, సమానత్వానికి నెలవులు.
కోదాడ ప్రాంత అభివృద్ధికి సహకారం అందిస్తాం..
మంత్రి తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్.
ఘనంగా కాకతీయ కమ్మ సంక్షేమ సంఘ కార్తీక మాస వనభోజనాలు.
వనభోజనాలకు తరలివచ్చిన వేలాదిమంది కమ్మ కులస్తులు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 16 ( గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో):- సమాజ చైతన్యానికి కమ్మ కులస్తులు బాసటగా నిలవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ తొండాపు దశరథ జనార్ధన్ రావులు అన్నారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట ఎర్నేని బాబు మామిడి తోటలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజన వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కమ్మ కులస్తులు అన్ని రంగాల్లో రాణించి కమ్మ కులానికి వన్నె తేవాలన్నారు. అనాదిగా కమ్మ కులస్తులు సమాజంలో మార్గదర్శకంగా గౌరవ సూచకంగా వ్యవహరిస్తున్నారని అదే స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కూడా పాటించాలన్నారు. కోదాడ ప్రాంతా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్తీక మాసంలో మహిళలు చేసిన నోములు, వ్రతాలు, ఉపవాసాల పుణ్యఫలాలు అందరికీ కలగాలన్నారు. వనభోజన మహోత్సవాలు కమ్మ కులస్తుల ఐక్యతకు సమానత్వానికి నెలవులన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సామాజిక వర్గంలో ఉన్న నిరుపేదలకు విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో కార్తీక మాస వనభోజనాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తురన్నారు. ఈ సందర్భంగా తొలుత గోపూజ, ఉసిరి చెట్టుకు పూజలు, శివలింగానికి పాలాభిషేకాలు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అతిథులను శాలువా మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. అధ్యకుడు ఎర్నేని బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు, డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ రామారావు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డి.ఎస్.పి కృష్ణ ప్రసాద్ ముత్తినేని సైదేశ్వరరావు, తొండపు జగన్మోహన్రావు, తొండపు సతీష్, చుండూరు వెంకటేశ్వరరావు, మందలపు శేషు, నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావు, దండా వీరభద్రం, సాదినేని అప్పారావు, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, పోటు కోటేశ్వరరావు, చిట్టి బాబు, సామినేని శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఉప్పగండ్ల శ్రీనివాస్, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, కొడాలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.